## క్లుప్తంగా

### పీఏసీఎస్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

కనుమూరు(పామర్రు): కనుమూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘానికి నూతనంగా ఎంపికైన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ హాజరై నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. పీఏసీఎస్ చైర్మన్‌గా మామిళ్లపల్లి కాశీ విశ్వనాధ శర్మ, సభ్యులుగా కనుమూరి శివ ప్రసాద్, మెరకనపల్లి రాధా కృష్ణమూర్తిలు బాధ్యతలు తీసుకున్నారు. పామర్రు ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, ఎంపీటీసీ యార్ల గడ్డ పావని, నాయకుడిజీ యార్లగడ్డ రవీంద్రబాబు, గ్రామ కన్వీనర్ ఆంజనేయులు, పీఏసీఎస్ కార్యదర్శి కాశీనాధుని ఉమా మహేశ్వర్ పాల్గొన్నారు.

### చైర్మన్ 'కరేటి' మృతి

ముదినేపల్లి రూరల్ : మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు కరేటి గోవిందరాజులు (58) సోమవారం ఆకస్మికంగా మృతి చెందారు. ఈయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. వైఎస్సార్ సీపీ ఆవిర్భావం నుంచి క్రియాశీలక నేతగా వ్యవహరిస్తూ పార్టీ కోసం అహర్నిశలు పనిచేశారు. మండలంలోని బొమ్మినంపాడు సర్పంచ్‌గా పనిచేశారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్‌గా నియమితులయ్యారు.

# సమసమాజ స్థాపనే లక్ష్యంగా పాలన


పమిడిముక్కలలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్


సింగరాయపాలెంలో చెక్కు ఇస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ


మొవ్వలో లబ్ధిదారులకు చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే కైలే

- ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్
- పమిడిముక్కల, మొవ్వలో వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ

పమిడిముక్కల: సమ జమాజ స్థాపనే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ కొనియాడారు. తాను ఎప్పటికీ జగన్ వెంటే ఉంటానని, మరోసారి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి మద్దతుగా నిలవాలని కోరారు. స్థానిక హైస్కూల్‌లో సోమవారం జరిగిన నాలుగో విడత ఆసరా నమూనా చెక్కు పంపిణీ సభలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. మండలంలోని 1,102 గ్రూపుల్లోని 11,356 మందికి నాలుగో విడతగా రూ.10.71 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. నాలుగు విడతలు కలిపి రూ.42.85 కోట్లు చెల్లించినట్లు చెప్పారు.

**పగటి వేషగాళ్లొస్తున్నారు.. జాగ్రత్త!**

ఎన్నికల దగ్గర పడటంతో గ్రామాల్లోకి పగటి వేషగాళ్లొస్తున్నారని, జాగ్రత్తగా ఉండాలని ఎమ్మెల్యే అనిల్‌కుమార్ మహిళలకు సూచించారు. సీఎం జగన్ ఏ కులానికి వ్యతిరేకం కాదని, పేదల సంక్షేమానికి అడ్డుపడే పెత్తందార్లకు మాత్రమే వ్యతిరేకమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కాసాని వేద సుప్రజ, జెడ్పీటీసీ యేనుగ వెంకట రమణకుమారి, వైస్ ఎంపీపీలు కొబమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య, రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ కంభపు రాంబాబు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు యలమంచిలి గణేష్, ఎంపీడీఓ కొండేటి వెంకటేశ్వరరావు, వెలుగు ఏసీ సుందరరావు, ఏపీఎం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

**చిరునవ్వులు నింపిన నాయకుడు సీఎం జగన్**

మొవ్వ: రాష్ట్ర ప్రజల సామాజిక, ఆర్థిక సమానత కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి పేదలకు, మహిళలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే.. ప్రతి పక్షాలు కుల, మత విద్వేషాలు రేపుతూ అధికార వ్యామోహంతో కుటిల రాజకీయాలకు కుయుక్తులు పన్నుతున్నారని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ పేర్కొన్నారు. మండల కేంద్ర మొవ్వ గ్రామంలోని శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైఎస్సార్ ఆసరా నాలుగో విడత చెక్కు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని 1120 మహిళా సమాఖ్య గ్రూపులకు చెందిన 10,968 మంది అక్కాచెల్లెమ్మలకు రూ.10,21,40,306లను చెల్లించారు. జెడ్పీటీసీ రాజులపాటి పార్వతి, ఎంపీపీ కొండేటి ఇందిర, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు మెరుగుమాల ఖాళీ, గ్రామ సర్పంచ్ తూము పూర్ణ చంద్రరావు, ఏపీఎం సీహెచ్ ప్రధానరావు, మహిళా సమైఖ్య మండల అధ్యక్షురాలు నిర్మల కుమారి, సచివాలయ కన్వీనర్ సమ్మెట ఆంజనేయులు, పీఏసీఎస్ అధ్యక్షుడు తాతినేని లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**మహిళల ఆర్థిక ప్రగతికి 'ఆసరా' దోహదం**

ముదినేపల్లి రూరల్: రాష్ట్రంలోని మహిళలు ఆర్థిక ప్రగతిని సాధించేందుకు ముఖ్యమంత్రి జగనన్న ఆర్థిక ఆసరా అందజేస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. మండలంలోని సింగరాయపాలెంలో నాల్గో విడత వైఎస్సార్ ఆసరా నిధుల విడుదలకు సంబంధించి మండలంలోని డ్వాక్రా మహిళలతో సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న డ్వాక్రా మహిళల రుణాలు రద్దు చేస్తానని గత ఎన్నికల్లో ఇచ్చిన హామీని నూరు శాతం అమలు చేసి ఆర్థిక ప్రగతికి పాటుపడుతున్నారన్నారు. మండలంలో 1,258 డ్వాక్రా గ్రూపుల్లోని 12,630 మంది సభ్యులకు నాల్గో విడతగా రూ.11,81,61,293 నిధులు విడుదల చేస్తున్నట్లు చెప్పారు. ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు ఈడె వెంకటేశ్వరమ్మ, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, వైస్ ఎంపీపీలు చొప్పర్ల సునీత, రాచూరి రాధా, ఏఎంసీ వైస్‌చైర్మన్ బత్తిన కిషోర్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను తక్షణం పరిష్కరించాలి


ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కొడాలి నాని

గుడివాడ టౌన్: ప్రజలు వారికి కలిగిన ఇబ్బందులపై అధికారులు సానుకూలంగా స్పందించాలని ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) అన్నారు. సోమవారం స్థానిక రాజేంద్రనగర్ లోని ఆయన నివాసంలో పట్టణ, నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాలకు చెందిన పలువురు ఎమ్మెల్యే కొడాలి నానిని కలిసి తమ సమస్యలు వివరించారు. రూరల్ మండలం చిన ఎరికపాడు శ్మశాన వాటిక సమస్య పరిష్కరించాలని అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని గ్రామ ప్రజలు ఆయన దృష్టికి తెచ్చారు. సమస్య పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకొని, నిధులు కూడా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

## పెద్దింట్లమ్మకు వెండి కిరీటం బహూకరణ



కైకలూరు: కొల్లేటికోట పెద్దింట్లమ్మకు గుంటూరుకు చెందిన భక్తుడు ఎస్.పిచ్చయ్య రూ.4.10 లక్షల విలువ కలిగిన 4.866 కిలోల వెండి కిరీటాన్ని సోమవారం సమర్పించారు. అమ్మవారి దర్శనం అనంతరం ఆలయ ఈవో కందుల వేణుగోపాలరావు తదితరులు పిచ్చయ్య కుటుంబ సభ్యులను సత్కరించి, అమ్మవారి ప్రసాదాలను అందించారు. ఆలయ ఉప ప్రధాన అర్చకుడు పేటేటి పరమేశ్వరరావు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి కిరీటాన్ని అలంకరించారు.

















## పోలింగ్ స్టేషన్లలో భద్రతకు ప్రాధాన్యం

గుడివాడ టౌన్(నందివాడ): పోలింగ్ స్టేషన్లలో భద్రతా ప్రమాణాలపై క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నట్లు నందివాడ ఎస్ఐ ఎన్. చంటిబాబు తెలిపారు. సోమవారం ఆయన నందివాడ మండలం పోలుకొండలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, అందుకు కావలసిన భద్రతకు సంబంధించి పరిశీలించారు. అనంతరం మహిళా పోలీసులకు ఎన్నికల నిర్వహణపై అవగాహన కల్పించారు.

**ఐదు మద్యం బాటిళ్ల పట్టివేత..**

పోలుకొండ గ్రామంలో మహిళ వద్ద అక్రమంగా నిల్వ ఉన్న 5 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చంటిబాబు తెలిపారు.

**అక్రమ మద్యం స్వాధీనం**

పమిడిముక్కల: వీరంకిలాకులో అక్రమ మద్యం విక్రయాలపై పోలీసులు దాడి చేశారు. మద్యం విక్రయిస్తున్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని రూ.1200 విలువైన 8 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపర్చనున్నట్లు చెప్పారు.

## రోడ్డు ప్రమాదాలను నివారించాలి



గుడ్లవల్లేరు: రోడ్డు ప్రమాదాలను నివారించాలని గుడివాడ డీఎస్పీ టి.శ్రీకాంత్ పిలుపునిచ్చారు. రోడ్డు ప్రమాదాల నివారణపై సోమవారం ఆయన చేతుల మీదుగా అవగాహన బైక్ ర్యాలీని ప్రారంభించారు. ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తే నిండు ప్రాణాలను కాపాడుకోవచ్చనని డీఎస్పీ చెప్పారు. రోడ్డు ప్రమాదాల నివారణపై గత నెల 21నుంచి ఈ నెల 19వ తేదీ వరకు డీజీపీ ఉత్తర్వుల మేరకు రోడ్డు భద్రతా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. సీఐ కె.ఏసు బాబు, ఎస్ఐ జి.సత్యనారాయణ పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం


రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

ముదినేపల్లి రూరల్ : గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. ముదినేపల్లిలో రూ.16 లక్షల నిధులతో నిర్మాణం పూర్తిచేసిన మైక్రో ఫిల్టర్ పైప్‌లైన్లు ప్రారంభించడంతో పాటు రూ.30 లక్షల వ్యయంతో నిర్మించే సీసీ రోడ్లకు, ముదినేపల్లి శివారు అన్నవరంలో గడపగడపకు మన ప్రభుత్వం నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్లకు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం నిధులతో నియోజకవర్గంలోని గ్రామాల్లో సీసీ రోడ్లను భారీఎత్తున నిర్మిస్తున్నట్లు చెప్పారు. జల్‌జీవన్ మిషన్‌తో పరిశుభ్రమైన తాగునీరందిస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలో టీడీపీ పాలనలో గ్రామాలన్నీ పూర్తిగా నిర్లక్ష్యానికి గురైనట్టు విమర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు ఈడె వెంకటేశ్వరమ్మ, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, సర్పంచ్ నిమ్మగడ్డ కైకమ్మ, వైస్‌ఎంపీపీలు చొప్పర్ల సునీత, రాచూరి రాధా, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## అంకితభావంతో పనిచేయాలి



గురజాడ(పమిడిముక్కల): ఉద్యోగులు వృత్తి పట్ల అంకితభావంతో పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ సూచించారు. గురజాడ గ్రామంలో సోమవారం మండలంలో ఉత్తమ సేవలు అందించినందుకు గణతంత్ర దినోత్సవం రోజున ప్రభుత్వం నుంచి ప్రశంసాపత్రాలు పొందిన పమిడిముక్కల సీఐ ఎం.కిషోర్‌బాబును, కార్యదర్శి ఎస్. స్వామి, సర్పంచ్ కందిమళ్ల పూర్ణకుమారి, కార్యదర్శి తుళ్లూరి వెంకటరమణ, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి వెంకటేశ్వరరావుతో పాటు కొత్తగా బాధ్యతలు తీసుకున్న ఎస్ఐ కుడిపూడి శ్రీనివాస్‌కు పౌరసత్కార అభినందన కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్, బహుజన సాహిత్య అకాడమీ రాష్ట్ర అధ్యక్షుడు జంపాన శ్రీనివాసగౌడ్, ఉయ్యూరు సీడీసీ చైర్మన్ రాజులపాటి రామచంద్రరావు, వైఎస్సార్ సీపీ వైద్య విభాగం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ జంపాన పూర్ణిమ, వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు మేరుగమాల కాళి పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి భరోసా


ప్రజలకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్

పెదసనగల్లు(మొవ్వ): రాష్ట్ర రాజకీయాల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు అధిక ప్రాధాన్యమిస్తూ బలహీన వర్గాల అభ్యున్నతికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పెద్ద పీట వేసిందని ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అన్నారు. సోమవారం మొవ్వ మండలం పెదసనగల్లు సచివాలయ పరిధిలోని ముత్రాసిపాలెంలో గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. గ్రామంలో అంతర్గత రహదారులు, డ్రైనేజ్ వ్యవస్థ మెరుగుపరచాలంటూ ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ కైతేపల్లి అన్నామణి, జెడ్పీటీసీ రాజులపాటి పార్వతి, ఉపసర్పంచ్ పామర్తి గోపాల్, వైస్ ఎంపీపీ కందుల వెంకట కోటేశ్వరరావు, పార్టీ మండలాధ్యక్షులు రాజులపాటి రాఘవరావు, సచివాలయ కన్వీనర్ సమ్మెట ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను వెంటనే చెల్లించండి

గుడివాడ టౌన్: పురపాలక సంఘ పరిధికి చెందిన ఇంటి పన్ను, నీటి కుళాయి పన్ను, ఖాళీ స్థలం పన్ను యజమానులు పురపాలక సంఘ కార్యాలయంలోనే చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ జి. బాల సుబ్రహ్మణ్యం సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. సచివాలయ సిబ్బంది ప్రభుత్వ సంక్షేమ పథకాల పంపిణీలో, త్వరలో రానున్న ఎన్నికల సన్నాహాల ఏర్పాటులో నిమగ్నమై ఉంటారని కావున సచివాలయ ఉద్యోగులు పన్ను వసూళ్లకు ఇంటి వద్దకు వచ్చే అవకాశం ఉండదన్నారు.

## సంక్షిప్త వార్తలు

**స్పందనకు మూడు అర్జీలు**

గుడివాడ టౌన్: ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకుని పరిష్కరించడానికి స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ డీటీవీ కృష్ణారావు అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయం కౌన్సిల్ సమావేశం హాలులో స్పందన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక 13వ వార్డుకు చెందిన ఎల్. లక్ష్మణుడు తన ఇంటి ముందు పేరుకుపోయిన చెత్తను తొలగించాలని దరఖాస్తు చేశారు. స్థానిక 29వ వార్డుకు చెందిన షేక్ అమీర్ బాషా ముస్లిం స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని, స్థానిక జగనన్న కాలనీకి చెందిన రామకృష్ణ తమ కాలనీకి మంచినీటి సరఫరా జరగడ లేదని మంచినీటి వసతి కల్పించాలని కోరినట్లు ఆయన తెలిపారు.

**నేషనల్ స్కూల్ విద్యార్థులకు రాష్ట్ర స్థాయి ర్యాంకులు**

కైకలూరు: అసోసియేషన్ ఫర్ ఇంప్రూమెంట్ ఆఫ్ మ్యాథ్స్ ఎడ్యుకేషన్ (ఏఐఎంఈడీ) రాష్ట్ర స్థాయి పోటీల్లో కైకలూరు నేషనల్ స్కూల్‌కు చెందిన ఇరువురు విద్యార్థులు ర్యాంకులు సాధించారు. గతేడాది ఆగస్టులో రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన పోటీలకు స్కూల్ నుంచి మొత్తం 212 మంది పాల్గొన్నారు. వీరిలో ఐదో తరగతి చదువుతున్న ఎం.చరణ్, పదో తరగతి విద్యార్థి భట్రాజు శరత్‌కుమార్ రెండు, మూడు ర్యాంకులు సాధించారు. వీరికి విజయవాడ ఎంఎస్సార్ స్కూల్లో ఆదివారం బహుమతులను ప్రదానం చేశారు.

**ఉత్తమ ఫలితాలు సాధించాలి..**

ముదినేపల్లి రూరల్: పాఠశాల స్థాయిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ప్రత్యేక విద్యాశాఖాధికారి శ్రీనివాసరావు అన్నారు. విద్యార్థుల సామర్థ్యాలను మెరుగు పరిచేందుకు విద్యాశాఖ ఇతర మండలాల ఎంఈఓలను ప్రత్యేక అధికారులుగా నియమించి పరిశీలన చేయిస్తోంది. ఇందులో భాగంగానే కైకలూరు ఎంఈఓ-2 శ్రీనివాసరావు మండలంలోని వాడవల్లి యూపీ స్కూల్‌ను సోమవారం తనిఖీ చేసి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు.

**రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం**

గుడివాడరూరల్: రైతుల సంక్షేమమే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ ధ్యేయమని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు దుక్కిపాటి శశిభూషణ్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల వ్యవసాయ సలహా కమిటీ సమావేశాన్ని సోమవారం సాయంత్రం నిర్వహించారు. మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ మేకల సత్యనారాయణను, దుక్కిపాటిలను పాలకవర్గ సభ్యులు ఘనంగా సత్కరించారు. గుడివాడ ఏఎంసీ చైర్‌పర్సన్ మట్టానాగమణివిక్టర్, ఎంపీపీ గద్దే పుష్పరాణి, జెడ్పీటీసీ సభ్యుడు గోళ్ల రామకృష్ణ, వ్యవసాయశాఖ ఏడీఏ నిమ్మగడ్డ రమాదేవి, ఏవో బి.అనంతలక్ష్మి, ఎంపీడీవో జ్యోతి పాల్గొన్నారు.

**కంప్యూటరీకరణ వేగవంతం చేయాలి**

ముదినేపల్లి రూరల్ : ముదినేపల్లి బ్రాంచి పరిధిలోని సొసైటీల్లో సభ్యులైన రైతుల వివరాలకు సంబంధించి కంప్యూటరీకరణ వేగవంతం చేయాలని కేడీసీసీ బ్యాంకు శాఖ సిబ్బందిని డీజీఎం కాగిత శ్రీనివాసులు ఆదేశించారు. స్థానిక కేడీసీసీ బ్యాంకు శాఖలో చేపట్టిన కంప్యూటరీకరణ పనులను డీజీఎం సోమవారం పరిశీలించారు. బ్రాంచి మేనేజర్ కుమార్, సూపర్‌వైజర్ నాగభూషణం సొసైటీల వారీగా ఇప్పటివరకు కంప్యూటరీకరించిన వివరాలను డీజీఎంకు వివరించారు.

**పారదర్శకంగా పనులు జరగాలి**

పెదపారుపూడి: అవినీతికి తావు లేకుండా ఉపాధి పనులు నూటికి నూరుశాతం పారదర్శకంగా జరగాలని జిల్లా ఉపాధి హామి పథకం పీడీ జి. సూర్యనాయరణ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద 2022 నుంచి 2023కు సంబంధించిన బహిరంగ సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ సూర్య నాయరణ మాట్లాడుతూ ప్రతి జాబ్ కార్డు ఉపాధి కూలీ కచ్చితంగా వంద రోజులు పని కల్పించాలన్నారు. ఉపాధి హామీ పథకం జిల్లా అంబుడ్స్ పర్సన్ కర్లపాటి వెంకట శ్రీనివాసరావు, ఎంపీపీ గోగం సురేష్, వైస్‌ఎంపీపీ పానుగుమాటి రజిని, ఎంపీడీవో టి. సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ**

గుడివాడ టౌన్: ప్రజలకు మంచి ఆరోగ్య సేవలు అందించాలనే సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అందుతున్న వైద్య సేవల విలువ రూ. 5 లక్షల నుంచి రూ. 25 లక్షలకు పెంచారని వైఎస్సార్ సీపీ నాయకులు అన్నారు. సోమవారం స్థానిక కాకర్ల వీధిలోని 18వ వార్డు సచివాలయంలో క్రొత్త ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ జరిగింది. మున్సిపల్ మాజీ కౌన్సిలర్ అల్లం సూర్యప్రభ, వార్డు ఇన్‌చార్జ్ అల్లం రామ్మోహన్, సచివాలయ అడ్మిన్ గూడవల్లి మధు పాల్గొన్నారు.

**తాగునీటి చెరువుల అభివృద్ధికి..**

కైకలూరు: తాగునీటి చెరువుల అభివృద్ధికి ప్రాధాన్యమిస్తున్నట్టు ఎంపీపీ అడవి కృష్ణ అన్నారు. కైకలూరు మండలంలో పోల్‌రాజ్ పంట కాల్వలో తగినంత నీటి లభ్యత లేకపోవడంతో ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) ఇరిగేషన్ ఎస్ఈ టీజేహెచ్ ప్రసాదబాబుకు కొద్ది రోజుల క్రితం సమస్యను వివరించి, నీటిని విడుదల చేయాలని కోరారు. దీంతో ఎస్ఈ కైకలూరు మండలంలో పోల్‌రాజ్ కాల్వను సోమవారం పరిశీలించారు. అనంతరం కైకలూరు ఇరిగేషన్ సబ్‌డివిజన్ కార్యాలయంలో ఎంపీపీ, స్థానిక అధికారులతో కలిసి సమావేశమయ్యారు. గుడ్లవల్లేరు లాకుల నుంచి 135 క్యూసెక్కుల నీటిని సోమవారం విడుదల చేశామని, మంగళవారం మరో 200 క్యూసెక్కుల నీటిని అందిస్తామన్నారు. ఎంపీడీవో వీవీఎస్ ఉమామహేశ్వరరావు, ఈఓపీఆర్డీ రవిశంకర్ పాల్గొన్నారు.